భూపాలీయము) గద్యములో చెప్పబడిన వేంకటరాయభూషణుని కుమారుడగు మూర్తికవియు, వసుచరిత్ర, హరిశ్చంద్రనలోపాఖ్యానముల గద్యములలో చెప్పబడిన సూరకవిరాజ కుమారుడు రామరాజభూషణుడను నొకకవియనియు కొందఱనెదరు

(4) కామనూరి అప్పకవి:- అప్పకవీయ మనబడు ఛందోగ్రంథమును రచించెను. ఆంధ్రమునగల ఛందోగ్రంథములలెల్ల యప్పకవీయము ముఖ్యమైనది. అది క్రీ. శ. 1656-1660 మధ్య వ్రాయబడియుండునని కందుకూరి వీరేశలింగము గారు ఆంధ్రకవుల చరిత్రలో వ్రాసిరి. అప్పకవి బ్రాహ్మణుడు. వైదికుడు. నివాసస్థలము పల్నాడులోని కామేపల్లి. ఇప్పుడున్న కామేపల్లి కాదు. అప్పకవి కామేపల్లి శిథిలమైనది. బ్రాహ్మణపల్లి వద్ద అదియుండెడిది. అప్పకవి తన గ్రామమునకు హద్దులను స్పష్టముగా వ్రాసినాడు. అప్పకవీయమందు మలయ వింధ్యాచల మధ్యమంబున కృష్ణ యామ్యతీరమున బ్రహ్మక్షేత్రము॥ గీ॥ దాడికాటవి నాంధ్రాభిధానపుణ్య। దేశమున శ్రీగిరీశాన్యదిశను, కొండ। వీటి పడమర దంగెడ విషయమునను। గామెపల్లిని గోపాలధామమునను॥ గీ॥ పల్నాటను నూటయెంబదియునాల్గు। గ్రామములు ప్రసిద్ధ కామనూరి వేంగనార్యాఖ్య వేదవేదాంగములను। బెట్టుటకై నొకటి మాఅవ బ్రహ్మయాగ॥ తన గ్రంథమునకు చిత్తశ్రీకృష్ణాదిన్నె వ్రాసెను... కం॥ తంగెడలేమము, నిద్దగి గంగాసము నాగ.

నిమ్నగా పూర్వదిశను భింగళిపురదక్షిణమున రంగుగ నెల
కొన్న గోపరత్నంబునకున్॥ కం॥ సాయప వేంకటపతి భూ।
నాయక దత్తాగ్రహార నగర ప్రాగ్దేశాయత దేవాలయమున
బాయక వసియించు గోపభామాపతికిన్॥ కం॥ కేశవగ నామ
పట్టణ। దైతేయారా సమన్విత నికేతునకున్। వాతాత్మజ కార్త్స్న్య
సుతాన్వితునకు సమస్తలోక విఖ్యాతునకున్॥ కం॥ శ్రుతి
శాస్త్రాగమ జటిలీ స్మృతి తత్త్వయు పెద్దనార్య సంపాదిత పు
ణ్యాత తాగ్రహార పూర్వ। క్షితిజ కవిరాయామ్యమున వసించిన
హరికిన్॥ అప్పకవి వేఱొకచోట గ్రంథముల బరిశీలించి
లక్ష్యముల నుదహరించెను. రావిపాటి తిప్పరాజు (త్రిపురాం
తకకవి) చాటుధార మ॥ సరిబేసైరిపుడేల భాస్కరులు
భాషానాథ, పుత్రావనుం। డీయందోకల మంత్రియొక్కొ
వినుకొండన్ రామయామాత్యభా। స్కరుడస్తంగతుడయినన్
సహస్రకరశాఖల్ దేవ వేయున్నవే। తిరుగుదానము చేయుచో
రిపుల హేతిన్ వ్రేయుచో వ్రాయుచో॥ వంటి రసవంతములగు
పద్యములప్పకవి యుదహరించుటచేతనే నిలిచియున్నవి. రైల్లు
మోటారులు ముద్రణయంత్రములు లేని యా రోజులలో ననేక
ప్రదేశములు తిరిగి యనేక వ్రాతప్రతుల పరిశీలించి వ్రాసిన
యప్పకవి యెంతయో వందనీయుడు. ఆంధ్రవ్యాకరణమును
'ఆంధ్ర శబ్దచింతామణి' యను పేర సంస్కృతశ్లోకములలో
నన్నయభట్టు రచించెననియు దానిని విపులముగా లక్ష్యము
లతో పద్యరూపముగా రచించితిననియు నప్పకవి చెప్పికొనెను.

లక్ష్మీచెన్నకేశవోత్సవములు జరుగును. చైత్ర బ॥ పంచమినాడు రథోత్సవము జరుగును. అప్పుడు వేలకొలది జనులువచ్చెదరు. కార్తీక అమావాస్యనుండి కారెంపూడిలో వీరుల తిరునాల జరుగును. మార్గశిర పూర్ణిమనాడు గురజాలలో పాతపాటమ్మ తిరునాల జరుగును. పైమూడు తిరునాలలకును పల్నాటివీరుల కథలు సుద్దులుగా చెప్పెదరు. క్రిసమసు పండుగకు రెంటచింతలలో క్రైస్తవుల తిరునాల జరుగును.

## పెంటోట

పల్నాటిలో నాగార్జునకొండకు 8 మైళ్ళ దూరమునందు కృష్ణతీరమున పెంగోటయను పట్టణము 16, 17 శతాబ్దములలో నుండినది. ఇప్పుడా ప్రదేశమంతయు పొదవులతో నిండి యున్నది. అందలి గండశిలలు పాడుపడియున్నగాని యిప్పుడు లేదు. పెంగోటవారిప్పుడు దక్షిణదేశమునకు వలసవచ్చియున్నారు. పెంగోటనుపాలించిన మార్కండేయభూపాలుడు క్రీ. శ. 1585 ప్రాంతమునందుండెను. మహమ్మద్ ఖులీఖుతుబ్ షాహి యను తురుష్కప్రభువు క్రీ. శ. 1580 మొదలు 1611 వరకు గోల్కొండ రాజ్యమునుపాలించెను. అతనికి మార్కండేయప్రభువు సామంతుడై, దండనై యాతని రాజ్యవిస్తరణను తోడ్పడెను. తురుష్కరాజకవి అయ్యలంకి గోపసరస్వతి యను సుకవిపుంగవుని మార్కండేయ ప్రభువు పోషించెను. స్కాందపురాణములోని నాగరఖండమును వానిచే తెనుగుచేయించి తాను కృతి గొండెను. మార్కండేయ ప్రభువు విద్యాభిమానియు. నాగ

భట్టభద్రులు పైడిపాటికివచ్చి
మేళ్లవాగునదిల్చె మించినవందు
కదనరంగంబున కార్యమపూడి
పుణ్యభూమిని జేరి పొందుగాదండు
అఖిలభూతములకు నాచారముగను
ఘనమైనపోతుల గావు చెల్లించి
♦ తరువాత నర్వాఖ్య తటినిలోపలను
కటుగంగధార పాఱరగిన కుడుగు
పొంతకుజని వీరపుంగవులెల్ల
నిలిపిరి లింగముల్ క్షేమంబుకోడ

× × × ×

‡ సహాయములక్షై పలగామరాజు లేఖలుపంపిన కొందఱు
రాజులు

మాచుగుండముకోట మనుజేశవరుడు
ధరణికోట పురికి దక్షుడైవట్టి
భీమదేవుండను పృథ్వీశవరుడు
ఉరగకేతుండను యుర్వీశవరుడు
పెదకాకానిభూపతి భీమసేనుడను

---

♦ నాగులేరు.

‡ ఈరాజుల కాలమును విపులముగా చర్చించి శ్రీ అక్కిరాజు ఉమాకాంతముగారు పల్నాటి యుద్ధకాలమును నిర్ణయించిరి.

